
# పాపం సీత!

★

* రచన: శ్రీ తుమ్మల దాదారెడ్డి *



స్త్రీ భోగవస్తువు కాదు త్యాగమూర్తి, ఆదిశక్తి కాదు అనురాగమూర్తి, పురాణాలలో చిత్రించబడినట్లు పురాతనంలోన హింసించబడినట్లు ఈనాడు ఏ ఆడదీకూడా లేదని చెప్పవచ్చు. స్త్రీజాతికి కనువిప్పు కలిగింది, విద్యార్జనలో ఉద్యోగనిర్వహణలో మగవారితోపాటు నిలవగలిగింది. వంచినతల ఎత్తకుండా వంచనలకు గురి అయ్యే వనిత మన సమాజంలో కరువయ్యిందని చెప్పవచ్చు.

రంగవల్లి స్త్రీల కార్యక్రమం వింటున్న సీత అంతరంగంలో అలజడి, ఆవేదన ఆరంభమయ్యింది. నరాలు ఆవేశంతో నిండుకున్నాయ్, మెదడు ఆలోచనతో నిండింది. స్త్రీ పురుషునితో సమాన స్థాయికివచ్చిందా నో... నో... రాలేదు, అంతరాంతరాల్లో తర్జన భర్జనలు, పత్రికల్లోకి వ్యాసాలు వ్రాసేందుకు రేడియోలో ప్రసంగాలిచ్చేందుకు ఉన్నంత ఉత్సాహం అమలుజరిపేందుకు ఎంతమందికి ఉంది? స్త్రీ ఆడకత్తెరలోని పోకచెక్కలా నలిగిపోతుంది, అలా జరగడానికి వీలులేదు. మనమంతా ప్రతిఘటించాలి అని నేనూ అంటాను కాని... యోచనలు ఆగాయి.

'ఏమే నీకో మొగుడున్నాడని గుర్తుందా?' కనుల్లో అధికారం ముఖంలో ఆవేశం.

ఏమండీ అలా అంటారేమిటి నేనేంచేశాను, నేల చూపు చూడకుండానే సమాధానమిచ్చింది.

ప్రొద్దస్తమానమూ పుస్తకాలూ రేడియో కాని ముద్దుముచ్చటూ ఏమైనా ఉందా! నువ్వు నా సంతోషాన్ని భక్షించే రాక్షసివే, ఇంకా అందానికి పిల్లలట మందులు వాడదామని అదోపోరు, ఇక వాళ్ళని ఉద్ధరిస్తుంది ఈ దేబె ముఖం, దేవుడు (ఉంటే) ఏ తెలివితేటలు ఇవ్వకున్నా మాటకుమాట అనే పొగరుమాత్రం ఇచ్చాడు.

సీత అశోక వనంలోని సీతలా విలపించలేదు. అభిమానం బుసలుకొట్టింది. మనసు తిరుగుబాటును ప్రేరేపించింది. ఆవేశం ఆలోచనలు పెనవేసుకొన్నాయ్. ఆడదానికి ఉండే ఔన్నత్యం మేలుకొంది సీత సంభాళించుకొంది. మాతృత్వం కోరుకోని స్త్రీ ఉంటుందా? తల్లి కావాలని తల్లడిల్లని కసాయి హృదయం ఎంత నీచురాలికైనా ఉండదు, 'ఏమండీ మనం పరీక్ష చేయించుకొని మందులు వాడదాం' అని నిన్న నా ఆరాటాన్ని వ్యక్తంచేసినందుకా ఈపోరాటం. అర్ధాంగికి ఉన్నస్థానం ఇదేనా? నీవూ నేవూ అనేది మరచి మనం మనం అంటూ పెనవేసుకు తిరిగిన ఆ మధుర ఘడియలు మళ్ళీ రావా? ఇంతేనా! ఈ జీవితానికి మిగిలేవి సమస్యలేనా? అని అనుకొంది సీత.

ఏమే బాగా చూస్తున్నావ్! వీడి పీడ విరగడయ్యే మార్గం ఏముందని యోచిస్తున్నావా! ముదనష్టపుదానా నాగండాన్నే దాపురించావు. నా మేనమామ కూతుర్ని కాదన్నందుకు మంచి శాస్తే జరుగుతుంది నాకు.

'మీరనుభవించే బాధ ఏమిటో అర్థంకావడంలేదు. నేనేం పాపం చేశానని ఈ రంపపుకోతకు గురి చేస్తున్నారు. నాడు మీరు సీతను తప్ప మరొకరిని చేసుకోను అని పట్టుపట్టింది నా బ్రతుకు నిప్పు పెట్టేందుకేనా?'

'ఆహా చిలకపలుకులు పలికితే ముత్యాలొలుకుతాయి. ఛీ! ఛీ! ఇంత తెగించినదాన్ని ఇదివరకూ చూడలేదు. ఎలాగూ చదివినదాన్ని కదా అని ఇంత పొగరా? భయములేదు భక్తిలేదు'

మాటకు బదులివ్వడం పొగరా! ఎన్ని అన్నా తల వంచుకొని నిల్చోవడమే భక్తా! భర్తనీడ వాలకుండా ఉండడమే భయమా! ఇవన్నీ ఉంటేనే ఉత్తమ ఇల్లాలు అవుతుందా, ఎంత సంకుచితత్వపు మనిషి తనూ ఓ మనిషేనని గుర్తించలేని వ్యర్థుడు, ఎదుటి వ్యక్తిని అర్థంచేసుకోలేని బలహీనుడు మానవత్వంలేని హీనుడు అనుకొంది సీత.

'ఓ సీతా! ఇలా రారాదె ఎప్పుడూ మొగుడూ, గది తప్పితే పుస్తకాలు, రేడియో. ఇల్లూ, సంసారం ఏమైనా పట్టివుందా! ఛీ! ఛీ! ఎంత చేసుకుంటే అంత ఎన్ని అన్నా ఏమి లాభం? తమ్ముని కూతుర్ని చేసుకోరా నాయనా అంటే వినక దీన్ని తగులబెట్టుకున్నాడు ఎవడి ఖర్మ వాడనుభవిస్తాడు'

సీత కనుల్లోని నీరు కారేందుకు తయారుగావుంది, హృదయంలోని వేదన రెట్టింపయ్యింది అంతరాంతరాల్లో అశాంతి బెడద ఆరంభమయ్యింది, 'అత్తయ్యా నేను మీకేం అపకారం చేశాను'

అపకారం మాట అటుంచి నీవు చేసే ఉపకారం ఏమైనావుందా? చించుకొన్నట్లే అంది. పొరుగింటి విరూపాక్షమ్మ కోడలు చూడు ఉదయం నాలుగు గంటలకల్లాలేచి పూజలూ పునస్కారాలు ఎన్నో చేస్తుంది మడి, శుచి చూస్తుంటే ఆకలి కరువైపోతుంది, నీవూ ఉన్నావ్ ఊలిచెకొక్కవలె.

Grams : "SHIVAJITEX" Phone : 23616




T. MARIMUTHU
Handloom Weaving Factory
SELLUR, MADURAI - 625002

టి. మారిముత్తు
హేండ్‌లూమ్ వీవింగ్ ఫ్యాక్టరి,
సెల్లూర్ : : మధురై - 625002.

మాట్లాడకపోవడమే మంచిదనుకొని తన పనిలో నిమగ్నమైపోయింది. వంటగదిలో అట్లూ పోట్లూ ఆరగించి అరుగుమీద కొచ్చేసరికి మనసు నలిగినలిగి ఆవేదన ముద్దయ్యింది, ఆలోచనలు ఎన్నెన్నో వచ్చినా అవి ఆచరణకు దూరంగానే ఉంటున్నాయి, ఆదర్శాలను అవకాశాలు బైటికి రానీయడంలేదు. గానుగెద్దులా బ్రతకాల్సింది ఇంకెన్నాళ్ళో అన్న ప్రశ్న విశ్వరూపం దాల్చింది, బ్రతుకు దినదినం చేదుగా మారుతుంది, ఈస్థితిలో తట్టుకొని నిలవగలిగే బలం ఏమగువకూ ఉండదేమో! అనుక్షణం అవమానాన్ని సహించడం ఎంతటి ఔదార్యవంతులకైనా సాధ్యంకాదు, సీత ప్రస్తుత పరిస్థితినుండి పది రోజులు తప్పుకోవాలని నిశ్చయించుకొని తన తల్లి గారింటికి తయారయింది. ప్రతి వ్యక్తికి చాలాసార్లు చావాలనిపిస్తుంది కాని చచ్చేది నూటికో కోటికో ఒక్కరు బలహీనులు, ఎవరికీ చెప్పకుండానే పయనమయ్యింది సీత.

అంతర్జాతీయ మహిళా సంవత్సరపు అసరు ఇంకా పోనట్లుంది ఎవడో పోరంబోకు వెధవ పళ్ళికిలిస్తూ అంటున్నాడు.

పళ్ళు రాలగొట్టాలన్నంత ఆవేశం వచ్చినా వనితల కుండే సహనం అడ్డొచ్చి సీతను ఆ ప్రయత్నంనుండి ఆపింది. దారిన వెళ్ళుతున్న దాన్ని కూడా చూస్తూ ఊరుకోని ఈసరవెళ్ళి లోకం ఇక మారదా? తరతరాలుగా తలవంచుతూవచ్చిన స్త్రీ తలెత్తుకొని నిలుచగలితే సహించదేమి ఈ బూజుపట్టిన బుర్రలమూక, ఈ పల్లెల్లో పట్టింపులు మరీ ఎక్కువ నాలో వినయ విధేయతలే లేవని చెవులు కొరుక్కోనివారు ఎవరూలేరు. ఏది వినయం ఏది విధేయత ఈ రెంటికీ అర్థం అడుగులకు మడుగులొత్తడమేనేమో!

'ఆడసలు మగాడు కావాల్సింది నడక చూడు'

వెను తిరిగి తన్నాలన్నంత ఉక్రోషమొచ్చినా ఊరుకొంది. వీధివెంట ఏనుగు వెళ్ళితే కుక్కలెన్నో మొరుగుతాయనుకొని ఆడదానిలా నడవడం ఎలాగుంటుంది తల వంచుకొని నడవడమా! అర్థంలేని ఈ అర్థంలేని అర్థంకాని ప్రవర్తనలు.

చేతిలోని సూట్ కేస్ బరువుగా ఉండడంవల్ల బస్ స్టాండ్ అనే చెట్టువద్దకు చేరేసరికి సీత ముప్పతిప్పలు పడింది.

ఏమమ్మా! ఒక్కదానివే వెళ్తున్నావా? విడ్డూరాన్ని వ్యక్తపరుస్తూనే అడిగింది ఇరుగుంటి దయ్యం పొరుగింటి గూబ.

'అవునమ్మా మా ఊరెళ్ళుతున్నా ఇక్కడెక్కి అక్కడ దిగడమేకదా!

ఏమోనమ్మా! ఈకాలపు పిల్లల వైనం ఏమీ తెలియదు, ఎంతయినా ఆడది ఆడదే ఒక్కటి వెళ్ళడం అంటే ఎంత తెగింపు, నేనిదివరకు ఎప్పుడూ ఒక్కదాన్ని వెళ్ళలేదు, ఇంతెందుకు ప్రొద్దుకూకిందంటే కాలు బైటపెట్టాలంటే పుట్టెడు భయం నాకు, ఆవలికో ఈవలికో వెళ్ళినా ఆయనవెంటే ఉంటారు తన అజ్ఞానాన్ని విప్పిచెప్పి వెళ్ళిపోయిందావిడ.

ఛా! ఛా! ఏం మనుష్యులో ఏమో! నవ్వాలో ఏడ్వాలో తెలియలేదు సీతకు, అన్నిటికీ అనుమానాలు, అపార్థాలు ఆడది ఒక్కటి ప్రయాణిస్తే ఏమౌతుంది?



నిజానికి వనితలు పతనం అయ్యింది వనితలవలనే ఆలోచనలకు అడ్డుపడింది, ఎర్ర బస్సు ఆదెక్కడానికి కొట్లాడుతున్నారు, అయిదు నిమిషాలనంతరం సాగనంప వచ్చినవారిపై దుమ్మునింపి తుర్రుమంది బస్సు.

★ ★ ★

గతం తెరలు తెరలుగా గుర్తొస్తుంది సీతకు. చదువుకునే ఆరోజుల్లో 'స్టూడెంట్ లైఫ్ ఈజ్ గోల్డన్ లైఫ్' అన్నమాటపై పెద్ద నమ్మకంలేని సీతకు ఇపుడాస్మృతులే కాస్తోకూస్తో సంతోషాన్నిస్తున్నాయి, ఆ స్మృతులే ఈ బంధాల్లోని బాధల మరిపిస్తున్నాయ్.

పిటపిటలాడే వయసులో కేరింతలుకొట్టే మనసుతో బాధ్యతా రాహిత్యంగా బ్రతుకుతూ తీయని ఊహలతో కళాశాల జీవితం గడుపుతున్న ఆరోజుల్లో ఆకాశంలోని శశాంకునిలా సీతకు చందర్ తారసపడ్డాడు, ఆ చందర్‌తో కలిసిన తొలిక్షణాలు గుర్తొచ్చాయి.

విసిరివేయబడినట్లున్నారు విద్యార్థులు తలోవైపు, సీత చందర్ నడిచేది ప్రశాంతంగానున్న తోటవైపు. 'సీతా' ఆ పలుకుతో మృదుత్వం అదివిన్న సీతలో పారవశ్యం 'ఊ' అంది.

సీతా! నిన్ను చూడాలన్న తపన తొలిసారి నిన్ను చూసిన్నాటినుండీ నన్ను తొలిచేస్తుంది, నానుండి నీ రూపం దూరమవడం లేదు, కలలోకూడా మరపురాని నీవు నా స్వంతంకావాలన్న కోరిక పడగెత్తింది, ప్రేమంటే తెలియని నాకు నీమీదన్న భావనే ప్రేమ కావచ్చని తోచింది, ఎందుకో సీతా నేను నీకు దూరం కాలేను ఎందుకో సీతా నీవంటే నాకు... చెప్పలేక పోతున్నా, సీతా! నాపై నీకు అనుమానమా? అమాయకంగా చందర్ ప్రశ్న.

సీత మంత్రముగ్ధురాలై వింటుంది, చందర్‌ను రెప్ప వాల్చకుండా చూస్తుంది 'నాకూ..డా మీరంటే...' సిగ్గుమాటల్ని మింగేసింది, అధరాలు వణికాయి బుగ్గలు ఎరుపెక్కాయి, మనసు మైనంలా కరిగింది. బంగారు కలలు సింగారించుకొని వచ్చాయి. సీతముందున్న చందర్‌నే చూస్తున్నా మదిలోన స్త్రీ హక్కుల గురించి కళాశాలలో వాదించిన చందరే కన్పిస్తున్నాడు.

ప్రేమ ఫలించింది, పెళ్ళి అయ్యింది, సందడి సద్దుమణిగింది, కోరుకున్న హృదయాలు చేరువయ్యాక పట్టపగ్గాలుంటాయా! వైవాహిక జీవితంలో క్రొత్తమురిపెం ప్రొద్దెరుగదన్న సామెత ఋజువయ్యింది. కొద్ది రోజుల్లోనే కమ్మదనం కలతగా, వైవాహిక జీవితమొక గండంగా పరిణమించింది. సీతకు అడుగడుగున అవాంతరం, ఆలోచన, కలవరం ఎదురయ్యాయి. 'సీతకేం అదృష్టవంతురాలు' అనుకొన్న కన్నవారు సీత బాధ విని విలవిల్లాడారు, కాని సీతచుట్టువున్న లోకం 'సీత కేమన్నా భయమా? భక్తా? నెత్తిమీదే కళ్ళున్నాయ్ చదువుకున్నానన్న గర్వం' అంటూ తేకనాలు తీసింది. సమస్యలెన్నోవున్నా ఆశయాలు చంపుకోలేదు అదే సీత చేసిన నేరమా?

బస్సు కదుపుకు సీత తృళ్ళిపడింది. డ్రైవర్ కళ్ళు చూసేసరికి ఒళ్ళు గజగజలాడింది, వాడి కళ్ళు కాలిక నాలుకలా ఎర్రగా ఉండి బాగా త్రాగినాడన్న విషయాన్ని తెలుపుతున్నాయ్. అందరీ విషయం తెలుసుకునే లోపే బస్సు మరోమలుపు తిరిగింది, గావుకేకలు వేసినా దురదృష్టం పారిపోలేదు, రక్తమయమైన ఆచోట ఏడుపు తప్పమరేంలేదు, సీత స్పృహాలేని స్థితిలోవుంది, అంబులెన్స్, హాస్పిటల్ చేరింది. హాస్పిటల్ అంతా గందరగోళంగావుంది, డాక్టర్లు, నర్సులు హడావిడిగా తిరుగుతున్నారు, కట్లుకడుతున్నారు, ఇంజక్షన్లు ఇస్తున్నారు. అంతా సందడి ఏడ్చేవారు తూడ్చేవారు ఎవరిపనిలో వారు. అంబులెన్స్ అందర్నీ చేరవేసి అలసట తీర్చుకుంటుంది. వచ్చిపోయేవాళ్ళు ఎక్కువవడంవల్ల రిక్షావాళ్ళ గిరాకీ హెచ్చింది.

కాలం మనుషుల్ని కొండెక్కించేది తెలియదు, లోయలోకి తోసేదీ తెలియదు. నీటిబుడగల్లాగే పుట్టి వాటిలాగే చితికిపోయే బ్రతుకులు కొందరివి.

సీత బెడ్ చుట్టూవున్నారు. సీతకు తెలివొచ్చింది కాని కనులు తెరవాలనిపించలేదు గుండెదడ.

'అమ్మా నీకెక్కడి కష్టమొచ్చెనమ్మా' కన్నతల్లి ఆక్రందన.

'ఉత్తరమన్నా వ్రాయకుండా బయల్దేరింది శనిదేవత లాక్కొచ్చింది కన్నతండ్రి ఆవేదన.

'వద్దు అంటే వినేట్టుందా నీ కూతురు ఏదైన పని వున్నట్లు బయలుదేరింది' అత్తగారి వెటకారం.

'మామగారూ! మేమిక వెళ్ళుతాం అమ్మానడు' చందర్

# తృప్తి

★

రచన;
శ్రీ ఎర్రోజుసత్యం.

(గత పంచిక తరువాయి)

"ఎప్పుడో చేయించనవసరంలేదు ఇప్పుడే చేయించుమంటున్నాను" అధికారి ధోరణిలో అంది రాధ. మూర్తికి చాలా కోపంవచ్చింది.

"ఇప్పుడు చేయించను ఎప్పుడూ చేయించను ఏం చేస్తావ్?" అన్నాడు మూర్తి.

"అయితే నేను మీతో ఉండలేను వెళ్తాను" రాధ అంది.

"ఎక్కడికి?" మూర్తి ప్రశ్న.

"మావాళ్ళింటికి" రాధ జవాబు.

"వెళ్ళొచ్చు ఆపేవారెవరు లేరిక్కడ"

"చాలా సంతోషం" అంటూ రుసరుసలాడుతూ వెళ్ళి సూట్ కేసులో బట్టలు సర్దుకొనివచ్చింది రాధ.

"వెళ్తున్నాను" అంది చుఱచురచూస్తూ.

"చెప్పడం అనవసరం నీ ఇష్టం" అన్నాడు మూర్తి పేపర్లో చూస్తూ.

"ఎంత గర్వం మనిషి" అనుకుంటూ బస్ స్టాండు వైపు నడిచింది రాధ.

★ ★ ★

రాధ వెళ్ళి నెలరోజులైంది. కృష్ణమూర్తి హోటల్లో తింటూ ఆఫీసుకి వెళ్తున్నాడు. ఇద్దరిలో పంతాలు పట్టింపులూ పెరిగాయి. తల్లిగారింటిలో తగిన బుద్ధి తెచ్చుకొని, తనే వస్తుందనుకుంటున్నాడు మూర్తి.

---

'చందర్ అమ్మాయి స్థితి ఇలా ఉండగా నీవు వెళ్ళుతావా?'

'నన్నేంచేయమంటారు కాలుసరయ్యేదాకా మీవద్దే ఉంచుకోండి' అంటూనే కదిలాడు, చందర్ అనుసరించింది అతని తల్లి.

చందర్ వెళ్ళినపుడు అయినచప్పుడు సీత గుండెలోని చప్పుడు ఆపింది.

డాక్టర్ పెదవి విరిచాడు. సీతపై మల్లెపూవులాంటి తెల్లని గుడ్డ కప్పింది సిస్టర్. కన్నవారు శోకసముద్రంలో మునిగారు.

అక్కడున్న అభాగ్యులకు ఆనందంగావుంది ఎందుకో కాదు ఖాళీ అయిన బెడ్ దొరుకుతుందేమోనని.

వంటచేసుకోలేక, తను లేనికొరత తీర్చుకోలేక, నగలు చేయించుకొని తనే వచ్చి బ్రతిమాలాడి తీసుకొని వెళ్తాడనుకుంటుంది రాధ.

రెండు నెలలు గడిచాయి, రాధ తల్లిగారింటిలో కలవరం బయలుదేరింది, విషయమంతా తెలుసుకొన్న తలిదండ్రులు రాధను మెత్తగా మందలించారు. రాధ తండ్రి చంద్రమూర్తి అల్లునికి ఉత్తరం వ్రాశాడు. తెలియనితనంలో అమ్మాయి అలా వచ్చేసిందని అమ్మాయినీ మమ్మల్నీ క్షమించి వచ్చి రాధను తీసుకొనిపొమ్మని అందులోని సారాంశం. కృష్ణమూర్తికి వెళ్ళాలనిపించలేదు, అందుకనే పోలేదు. మరో మూడు నెలలు గడిచాయి, ఒకనాటి సాయంత్రం కృష్ణమూర్తి ఏదో పేపరు చదువుతూ కూర్చున్నాడు, తలుపు చప్పుడైతే వెళ్ళి తలుపులు తీశాడు, ఎదురుగా రాధ.

రాధను చూడగానే ఆశ్చర్యపడ్డాడు మూర్తి. 'ఓహో రాధాదేవిగారా! ఈనాటికి జ్ఞాపకమొచ్చిందన్నమాట ఇల్లు' అనుకుంటూ వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు మూర్తి.

'ఏమండీ! ఇంకా నామీద కోపంపోలేదా? నన్ను క్షమించండి' అంటూ మూర్తి కాళ్ళపై పడింది రాధ ఏడుస్తూ.

రాధలోవచ్చిన ఈ మార్పునకు దిగ్భ్రాంతి చెందాడు మూర్తి, ఆమెను లేవదీస్తు 'లే రాధా ఏమిటి బేలతనం' అంటూ ఆమెను ఓదార్చాడు.

'నన్ను క్షమించాననండీ పాపిష్టిదాన్ని నగలు నగలూ అంటూ, రోజూ మిమ్మల్ని బాధపెట్టేదానినే కాని పరిస్థితులను అర్థంచేసుకోలేకపోయాను. నగలు వద్దు, ఏమీ వద్దు, నాకు మీ ప్రేమే కావాలి' అంది రుద్ధకంఠంతో.

'నగలంటే పడి చచ్చేదానివే, ఇంత మంచి మార్పు నీలో ఎలావచ్చింది రాధ?' అని అడిగాడు మూర్తి ఆమెను దగ్గరికి తీసుకొంటు.

'పాపిష్టిదాన్ని, ఆనాడు మీతో తగువులాడి మావాళ్ళింటికి వెళ్ళాను కదా?!'